ప్రచురణ తేదీ : 11-17-2020 రచయిత పేజీని సమర్పించినవారు:

# దాసరి శ్యామల

## బాల్య స్మృతులు

రచన.. డి.శ్యామ్.

అంశం:బాల్యస్మృతులు;;

.. కథ.

అదొక పల్లెటూరు.. ఒకవైపు కేసీ కెనాల్. RDS కాలువ. .. మరొక వైపుపెద్ద వాగు ..ఇంకొక వైపు. చిన్న వాగు ..RDS కాలువ ఊరిని చుట్టి ప్రవహిస్తూ...ఈ పెద్ద వాగును దాటి ప్రవహించాలి.. అప్పటి ఇంజనీర్ల. పనితనానికి మచ్చు తునక. .ఆవాగుపై బ్రిడ్జి నిర్మించడం.. కాలువ ప్రవహిస్తూ...వాగుమొదలయ్యేచోట అడ్డంగా బ్రిడ్జి. .పెట్టె ..లోకి నీళ్లు వెళ్లి ఒక అరకిలోమీటరు తర్వాత బయటకి వచ్చి తిరిగి కాలువగా మారిపోయేది.. దాన్నిచూసి నప్పుడల్లా నాకు చిత్రంగా అనిపించేది.. ఇదెలా కట్టారబ్బా అని.. ఆ పెద్దవాగు మెరిసే సన్నటి ఇసుకతో. నిర్మలంగా ప్రవహించే నీటితో.. ఒఙ్డు ..బురదగా.

ఎండాకాలం మొత్తం ఆవాగులో చెలిమలు తోడి. నీళ్లు. బిందెలతో మోసుకు రావడం.. .నీళ్లకు వెళ్లిన మేము. నీళ్లు మాత్రమే కాదు.. వాగులో ఇష్టమొచ్చినట్లు ఈత కొట్టడం... ఆ బురద లోనుండి ఎండ్ర కాయలు. .. లోపలికి జొర్రిన కొద్దీ చేతులు గాట్లు పడిన సరే. ..దోస్తులం అందరం కలిసి వాటిని ఇంటికి తెచ్చుకోవాలిసిందే. అమ్మకిచ్చి పులుసు చేయమని అడగాల్సిందే..

అదొక్కటేనా.. చేపలు ఆ నిర్మలమైన నీటిలో తిరుగాడుతూ కనిపిస్తుంటే మా ప్రాణాలు ఊరికే ఉండేటివా.. అమ్మకు నాన్నకు తెలియకుండా జేబులో ఒక గేలం వేసుకెళ్లి. కొన్నిచేపలనైనా పట్టుకొచ్చి. ఆరోజు నీసు కూర తినాల్సిందే. .లేట్ అయితే అమ్మ నాన్న తిడతారుకదా..అందుకని వాళ్ళని కూల్ చేయడం కోసం..

సన్నని ఇసుకను తెచ్చి. ..జల్లెడ పట్టి. చెట్ల వెంబడి తిరిగి తెచ్చుకున్న గొందు. gum. ఒక అట్ట ముక్క మీద రాసి ఈ సన్న ని ఇసుకని మొత్తం పట్టించి ఆరబెట్టి.. సాండ్ పేపర్స్ తయారు చేసి అమ్మి. నెక్స్ట్ ఇయర్ బుక్స్ కోసం డబ్బులు సంపాదించుకోవడం...కోతి కొమ్మచ్చి ఆట. చింత చిగురు వేపపళ్ళు తెచ్చి. చిగురు చితగొట్టి. దానిమీద వేప పళ్ళు పిండి దానిమీద పిల్లలందరం ఒకరి చేతి మీద ఒకరి చేయి పెట్టిమూసి పైన ఒకరు గుద్ది గుద్ది. రసంగా మారితే. దానికోసం అందరం పోటీ పడి తింటూ ఉంటే. ..ఆహా!ఆ రుచి. ఆ. ఫీలింగ్. .. అమృతమే... గీత లాట.. మామిడి పళ్లుతిన్నతర్వాత ఆవిత్తనాల తో ఒకదానిపై ఒకటి పెట్టి ఒకరాయితో కొట్టి ఔట్ అయిన విత్తనాల్ని పోగేసుకొని విర్రవీగటం..

వానాకాలం లో అయితే బడి వదిలేది ఆలస్యం వర్షం వస్తే బిల్లంగోడ్. ఆట. పైసలాట. ఒక్క ఆటనా. చెబితే ఎన్నెన్ని మధురానుభూతులో...స్కూల్ ఆవరణలో ఆడిన కచ్చకాయలాట?.బారకట్ట. పులిజూదం. పుడ్డి పుయ్..తాడట.. రింగ్బాల్... బాడ్మింటన్... గద్ద వచ్చేకోడిపిల్ల ...చరపర్.. ..హా?!! అమధురమైన జీవితానికి ఒక్కో. సంవత్సరంఒకొక్క అనుభూతి. ఆడ మగా కలిసి

ఆడుకున్న ఆటలు అన్నీ!!!ఏ భేషజాలు లేవు.... చదువుకున్న.. ఆడుకున్న... కొట్లాడుకున్నా.. . ఎమ్ చేసినా అందరమూ. కలిసి
...కలిసి పోయి.. అవన్నీ తలుచుకుంటే హృదయం భారమై. ...కన్నీరు కార్చుతోంది..ఇంకా ఎన్నో చెప్పాలని ఉన్నా.....
......
..........
చివరగా ..నాకు చిన్నతనం లో i mean. బాల్య వివాహం.. 41 సంవత్సరాల కిందట..
పెళ్ళయాక పసుపు బట్టలతో బయటకు వెళ్లనీయరు పెద్దవాళ్ళు..
అయినా ధైర్యం చేసి.నా భర్తను అడిగాను...
అదే రోజు అత్తగారింటికి పంపే వేళ.. నన్ను ఒకసారి ఆబ్రిడ్జి దగ్గరకు తీసుకెళ్లమని. .....ఆవాగు దగ్గరకు వెళ్ళొద్దామని.. వాటిని నేను మళ్ళీ చూడనేమో అని. కంటనీరు పెట్టాను. .
ఏమనుకున్నారో ఏమో. బయటకెళ్ళొస్తాం అని .. మౌనంగానన్ను తీసుకెళ్లారు.. వాటిని వద ల లేక వదలలేక. వెక్కి వెక్కి ఏడుస్తూ వెనుదిరిగా....

ఆరోజును తలచుకుంటే ఇప్పటికి హృద్యంగానే ......

- శ్యామల దాసరి

**https://telugu.pratilipi.com/read/%E0%B0%AC%E0%B0%BE%E0%B0%B2%E0%B1%8D%E0%B0%AF-%E0%B0%B8%E0%B1%8D%E0%B0%AE%E0%B1%83%E0%B0%A4%E0%B1%81%E0%B0%B2%E0%B1%81-8f45wowudpex-72i009n8593q481**